# పెన్ పవర్

9th HAPPY ANNIVERSARY

సంవత్సరాల ప్రయాణం

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 10 | సంచిక : 320 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | ఆదివారం 28 జూలై 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# 20 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం...



**హైదరాబాద్ పెన్ పవర్:**గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాబోయే 20 ఏళ్లు కాంగ్రెస్? అధికారంలో ఉంటుందన్నారు. దేశం గర్వించేలా గురుకులాలను ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్లు ఎస్సీ, ఎస్టీ నిధులు పక్కదారి పట్టించారన్నారు. ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు.త్వరలో స్పష్టమైన విద్యుత్ పాలసీని అమలు చేస్తామన్నారు. 2035 వరకు విద్యుత్? పాలసీని సిద్ధం చేశామని ఉపముఖ్యమంత్రి అన్నారు. వ్యవసాయానికి రూ. 72 కోట్లు కేటాయిస్తే.. దానిని బీఆర్?ఎస్? నేతలు విమర్శిస్తున్నారు. ఇక ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి రూ. 17 వేల 56 కోట్లు కేటాయించామన్నారు. హైదరబాద్? అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయిలు కేటాయిస్తే.. దానిని కూడా బీఆర్?ఎస్? నేతలు విమర్శిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి అసెంబ్లీలో ప్రసంగించారు,

వివరాలు 2లో..

# సరైన దిశలోనే వెళుతున్నాం

## నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ

ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం

కీలక ప్రసంగం చేసిన ప్రధాని మోదీ

2047 నాటికి వికసిత భారత్ సాకారం అవుతుందని ధీమా

అన్ని రాష్ట్రాల సహకారంతో లక్ష్యాన్ని సాధిస్తామని వెల్లడి

వివరాలు 2లో..



**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, మనం సరైన దిశలోనే వెళుతున్నామని స్పష్టం చేశారు. వందేళ్లలో ఒకసారి వచ్చే కరోనా వంటి మహమ్మారిని కూడా మనం జయించాం అని చెప్పారు. మన ప్రజలు పూర్తి ఉత్సాహంగా, ఆత్మవిశ్వాసంతో ఉన్నారని తెలిపారు. అన్ని రాష్ట్రాలతో కలిసి 2047 నాటికి వికసిత భారత్ స్వప్నాన్ని సాకారం చేసుకుంటామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. వికసిత్ భారత్–2047 అనేది ప్రతి భారతీయుడి ఆశయం అని, ప్రజలతోనే నేరుగా మమేకం కావడం ద్వారా రాష్ట్రాలు దీంట్లో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ముద్ర, పీఎం విశ్వకర్మ, ఎన్ఈపీ వంటి సంస్కరణలు, నేర చట్టాల

## తెలంగాణలో మరో రెండు రోజుల పాటు వర్షాలు



- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- రేపు పలుచోట్ల వర్షాలు
- గంటకు 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవచ్చునని... రేపు, ఎల్లుండి కూడా పలు ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. రెండు రోజుల పాటు తెలంగాణలో గంటకు 30 కిలో మీటర్ల నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

భద్రాచలం వద్ద మధ్యాహ్నం 12 గంటలకు గోదావరి నీటిమట్టం 52.1 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం గోదావరి నీటిమట్టం రెండో ప్రమాద హెచ్చరిక

వివరాలు 2లో..

## అక్బరుద్దీన్ ఒవైసీని వచ్చేసారి కొడంగల్ నుంచి పోటీ చేయించి..

# డిప్యూటీ సీఎం చేస్తా

పాతబస్తీలో మెట్రో నిర్మాణం చేపడతామన్న రేవంత్ రెడ్డి

అభివృద్ధి చేసి చాంద్రాయణగుట్టకు వచ్చి కాంగ్రెస్ కోసం ఓట్లు అడుగుతానన్న సీఎం


అందుకే, అక్బరుద్దీన్‌కు కొడంగల్ బీఫామ్ ఇచ్చి గెలిపిస్తానన్న సీఎం

## రేవంత్ రెడ్డి ఆఫర్‌ను తిరస్కరించిన అక్బరుద్దీన్ ఒవైసీ

- మజ్లిస్ పార్టీలోనే ఉంటానన్న అక్బరుద్దీన్ ఒవైసీ
- పార్టీలో సంతోషంగానే ఉన్నానని వ్యాఖ్య
- చివరి శ్వాస వరకు మజ్లిస్ పార్టీలోనే కొనసాగుతానన్న అక్బరుద్దీన్

**హైదరాబాద్ పెన్ పవర్:**తనను ఉపముఖ్య మంత్రిగా చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆఫర్‌ను ఆయన తిరస్కరించారు. తాను మజ్లిస్ పార్టీలోనే ఉంటానని, పార్టీలో

వివరాలు 2లో..



**హైదరాబాద్ పెన్ పవర్:**పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణాన్ని చేపడుతామని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలో చాంద్రాయణగుట్టకు వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం ఓట్లు అడుగుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... అక్బరుద్దీన్ ఒవైసీని వచ్చేసారి కొడంగల్ నుంచి పోటీ చేయించి గెలిపిస్తానని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు కొడంగల్ బీఫామ్ ఇచ్చి.. దగ్గరుండి నామినేషన్ వేయిస్తానని.. గెలిపించి ఉపముఖ్యమంత్రిని చేస్తానన్నారు.

**రియల్ వ్యాపారుల కోసం మెట్రో ప్రతిపాదన**

పాతబస్తీ మెట్రో నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. మెట్రో నిర్మాణం కోసం ఎల్

వివరాలు 2లో..

## మేం సక్కగా పాలించలే.. అందుకే ప్రతిపక్షంల కూసోబెట్టిన్రు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడుస్తోంది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శిలు గుప్పిస్తున్నారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధానమిస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్

వివరాలు 2లో..

## విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు గంజాయి తెస్తున్నారు



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ ధూల్ పేటలో భారీగా గంజాయి పట్టుకున్నామన్నారు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి. రూ. 10 లక్షలు విలువ చేసే 54 కేజీల గంజాయిని పెట్టుకున్నామని తెలిపారు. ఆగస్టు 31నాటికి గంజాయి ఫ్రీ ధూల్

వివరాలు 2లో..



## బహిష్కరణకు గురైన వ్యక్తి దేశానికి హోంమంత్రిగా ఉండడం విచిత్రం

- అమిత్ షా, శరద్ పవార్ మధ్య మాటల యుద్ధం
- అవినీతిపరుల ముఠా నాయకుడు అంటూ శరద్ పవార్ పై అమిత్ షా వ్యాఖ్యలు
- మన దేశం ఎలాంటి వ్యక్తుల చేతిలో ఉందో ఆలోచించుకోవాలన్న శరద్ పవార్

వివరాలు 2లో..

## భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ

53 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం

మధ్యాహ్నం సమయానికి 52 అడుగులు దాటిన నీటిమట్టం

దవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద పెరుగుతున్న వరద నీరు



**హైదరాబాద్ పెన్ పవర్:** భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గోదావరి నీటి మట్టం 53 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.

వివరాలు 2లో..

## కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారు...

# అవకాశవాద పార్టీలు

బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చి కాంగ్రెస్ అప్పులు తెచ్చే కుట్రలు చేస్తోందని విమర్శ

దీంతో రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన

ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరగాలని డిమాండ్

**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేలాది కోట్ల



వివరాలు 2లో..

## మాట్లాడుతుంటే మైక్ ఆపేశారు...

నీతి ఆయోగ్ సమావేశం నుంచి వాకౌట్ చేసిన మమతా బెనర్జీ



- ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం
- ప్రధాని మోదీ అధ్యక్షతన కీలక భేటీ
- తనను ఐదు నిమిషాలు కూడా మాట్లాడనివ్వలేదన్న మమతా బెనర్జీ
- మైక్ కట్ చేయడాన్ని అవమానంగా భావించి బయటికొచ్చేశానని వెల్లడి

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరుగుతున్న నీతి ఆయోగ్ సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు.

## కమలా హ్యారీస్‌దే పైచేయి..

# తాజా పోల్ సర్వేలో ట్రంప్‌పై ఆధిపత్యం


వాల్‌స్ట్రీట్ జర్నల్ పోల్ సర్వేలో కమలకు ఆధిక్యం

2 శాతం పాయింట్లతో వెనుకబడ్డ ట్రంప్

కమలా హ్యారీస్‌కు క్రమంగా పెరుగుతున్న ఆదరణ

పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా దాదాపు ఖరారైన వైస్ ప్రెసిడెంట్ కమలా హ్యారీస్‌కు ఆదరణ పెరుగుతోంది. తాజా పోల్ సర్వేలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై ఆమె పైచేయి సాధించారు.

వివరాలు 2లో..



# సంపాదకీయం

## సిగరెట్ మానేస్తే ఎన్ని లాభాలుంటాయో తెలుసా..

పొగ తాగితే పళ్లు పాడవుతాయి. నోరు కూడా పాడవుతుంది. ఇక ఊపిరితిత్తులకు క్యాన్సర్? వస్తుంది. గుండె జబ్బులొస్తాయని ఎన్నో ఏళ్ల నుంచి వైద్య నిపుణులు చెబుతున్నారు. కానీ జనం మారట్లేదు.. సిగరెట్? తాగుతూనే ఉన్నారు.. మరణిస్తూనే ఉన్నారు. అయినా రోజు రోజుకు సిగరెట్? తాగేవాళ్లు పెరుగుతూనే ఉన్నారు. అసలు సిగరెట్? మానేస్తే ఎన్ని లాభాలుంటాయో తెలుసుకుందాం. . . గుండెలో నొప్పి, నోటిలో పుండ్లు, ఆయాసం, ఆకలి లేదని అనుకుంటనే సిగరెట్లు పీల్చితే చివరాఖరికి ఊపిరే పోతది. మందులేసుకుంటూనే పొగతాగితే కాస్తంత రిలీఫ్? అంటారు. పొగతాగితే ప్రాణం పోతుందని అసలు భయమనేది ఉండటం లేదు.. సిగరెట్? తాగడం మానేస్తే మాత్రం ఆరోగ్యం మంచిగా ఉంటుందని అందరికి తెలుసు. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ వో) ప్రచారం చిన్నదే అయినా .. పొగతాగితే ఆరోగ్యం చాలా ఇబ్బంది పెడుతుందని చెబుతుంది. పొగతాగే అలవాటు ఉన్నోళ్లలో 40 శాతం మంది మంచిక బతకాలంటే స్మోకింగ్ మానేయాలని అంటున్నారు. వాళ్లలో 38.5 శాతం నుంచి మానుకోవాలని కొంచెం ప్రయత్నం చేశారని కొన్ని నివేదికల ద్వారా తెలుస్తోంది . డైలీ స్మోకర్స్? లో 16.8 శాతం ముంది మాత్రమే పొగతాగడం మానుకున్నారు.

**మానేసిన 20 నిమిషాలకు :** గుండె సరిగ్గా కొట్టుకోవడం షురూ అవుతుంది. బీపీ కంట్రోల్? అవుతుంది.

**12 గంటలకు :** రక్తంలో కార్బన్ మోనాక్సైడ్? కొంచెం కొంచెం తగ్గడం మొదలవుతుంది.

**2 వారాల నుంచి 3 నెలలకు:** గుండెపోటు, గుండె రక్తనాళ సమస్యలు కూడా తగ్గడం మొదలవుతాయి. ఊపిరితిత్తులు మళ్లీ మంచిగా పనిచేయడం మొదలుపెడతాయి.

**1 నుంచి 9 నెలలు:** దగ్గు తగ్గుతది. ఊపిరి తీసుకున్నప్పుడల్లా ఊపిరితిత్తులు సరిపడ గాలిని తీసుకుంటాయి. ఒంట్లోని కణాలకు ఆక్సిజన్ బాగా అందుతుంది. అవయవాల పనితీరు మెరుగవుతుంది. శరీరం రంగు కూడా మంచిగ మెరుస్తుంది

**ఒక ఏడాదికి:** ధమనులకు (రక్తనాళాలకు) పట్టిన రోగం సగం తగ్గుతుంది..

**5 సంవత్సరాలకు:** పొగతాగేవారికి గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువ అందుకు కారణాలెన్నో.. ఆ కారణాలన్నీ 5 నుంచి 15 సంవత్సరాలలో పూర్తిగా తగ్గుతాయి.

10 సంవత్సరాలకు: ఊపిరితిత్తుల క్యాన్సర్ (లంగ్ క్యాన్సర్) వచ్చే ప్రమాదం 50 శాతం తగ్గుతుంది.

**15 సంవత్సరాలకు:** పొగతాగితే పాడయిపోయిన ధమనులన్నీ పూర్తిగ మంచిగా అయి. పొగతాగడానికి ముందు ఉన్నట్లుగా మారుతుంది. పొగతాగని వాళ్ల గుండె ఏ తీరుగా పని చేస్తుందో.. పొగ మానేసిన వాళ్ల గుండె కూడా అట్లానే పనిచేస్తుంది.

సిగరెట్? మానేస్తే లాభాలు

నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, మూత్రాశయ క్యాన్సర్, పాంక్రియాసెస్ క్యాన్సర్ కారకాలు పూర్తిగా తగ్గిపోతాయ్. క్యాన్సర్ తో బాధపడేవారితో పొగాకు వినియోగించేవాళ్లు 10 శాతం మంది ఉన్నారు.

దేశంలో పొగతాగే అలవాటుతో ఏటా పది లక్షల మంది చచ్చిపోతున్నారు.

ఏడాది చావుల్లో 9.5 శాతం మరణాలకు కారణం పొగాకు.

పొగాకు నమిలే (స్మోక్ లెస్ టొబాకో యూజర్స్) అలవాటు ఉన్నవాళ్లలో 31.7 శాతం మంది ఆరోగ్యంగా ఉండాలని పొగాకు మానాలనుకుంటున్నారు. స్మోక్ లెస్ టొబాకో యూజర్స్? 33.2 శాతం మంది పొగాకు మానాలని ప్రయత్నం చేశారు. కానీ వాళ్లలో 5.8 మంది మాత్రమే పొగాకుని దూరంపెట్టినారు

పక్కోళ్లు పొగతాగితే పక్కనే ఉన్న పొగతాగని వాళ్లకు కూడా రోగాలొస్తాయ్.. గుండెపోటు, గుండె జబ్బులు, క్యాన్సర్, ఇతర రోగాల్లో ఇటువంటి వారు 14శాతం మంది ఉన్నారు..

**గుండెపోటు:** గుండె%-% రక్తనాళాలకు ఉన్న రోగాలతో బాధపడేవారిలో పొగతాగడం, పొగాకు నమిలే అలవాటు ఉన్న వాళ్లే సగం మంది. అంటే దాదాపు 48 శాతం అన్నమాట.

## మాట్లాడుతుంటే మైక్ ఆపేశారు...

- మొదటి పేజీ తరువాయి

నీతి ఆయోగ్ సమావేశంలో తాను మాట్లాడుతుంటే, తన ప్రసంగం మధ్యలో మైక్ ఆపేశారని, అందుకు నిరసనగా సమావేశం నుంచి వాకౌట్ చేశానని మమత వెల్లడించారు. కనీసం తనను ఐదు నిమిషాలు కూడా మాట్లాడేందుకు అనుమతించలేదని, తాను మాట్లాడుతుంటే మైక్ కట్ చేయడాన్ని అవమానంగా భావించానని తెలిపారు. ఇవాళ ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఏర్పాటైన నీతి ఆయోగ్ సమావేశానికి హాజరైన సీఎంలలో మమతా బెనర్జీ ఒక్కరే ఎన్డీయేతర ముఖ్యమంత్రి. మిగతా అందరూ ఎన్డీయే కూటమి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులే. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరే హాజరయ్యారు.

## అక్బరుద్దీన్ ఒవైసీని వచ్చేసారి కొడంగల్ నుంచి పోటీ చేయించి..

# డిప్యూటీ సీఎం చేస్తా

- మొదటి పేజీ తరువాయి

అండ్ టీతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. హైటెక్ సిటీ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు గత ప్రభుత్వం టెండర్లు పిలి చిందని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ సంస్థల భూముల ధరలను పెంచేందుకే ఆ మార్గంలో మెట్రో రైలు ప్రతిపాదించారన్నారు. ఇప్పటికే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు మంచి రోడ్లు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం మెట్రో అవసరం లేని మార్గాల్లో మెట్రో నిర్మా ణానికి టెండర్లు పిలిచారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఎల్బీ నగర్ నుంచి ఎయిర్ పోర్టుకు మెట్రో నిర్మిస్తుందన్నా రు. పాతబస్తీకి మేలు కలిగేలా చాంద్రాయణ గుట్ట మీదుగా మెట్రో నిర్మాణం చేపడతామన్నారు.

**ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీ**

రెండో దశ మెట్రోకు నిధులు కోరితే కేంద్రం రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. పాతబస్తీకి, ఎయిర్ పోర్టుకు మెట్రోను కచ్చితంగా నిర్మి స్తామన్నారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి భూసేకరణను ఇప్పటికే ప్రారంభించా మన్నారు. పాతబస్తీని గత ప్రభుత్వం మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అది ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీ అని సీఎం వ్యాఖ్యానించారు. రెండో విడత మెట్రో విస్తరణపై గత ప్రభుత్వం కాకిలెక్కలు చెప్పిందని ఆరోపించారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. తాము వచ్చాక పాతబస్తీ మెట్రో ప్రాజెక్టు విషయమై రీడిజైన్ చేశామన్నారు. తాను ముఖ్యమంత్రి కాగానే పాతబస్తీ మెట్రోపై దృష్టి సారించానన్నారు. బీఆర్ఎస్ మోసం చేయడం వల్లే పాతబస్తీ మెట్రో కల నెరవేరలేదన్నారు. గత ప్రభుత్వంలా హైదరాబాద్‌ను ఇస్తాంబుల్ చేస్తాం, లండన్ చేస్తామని తాము చెప్పమని... కానీ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

**పెద్దన్నలా ఉండాలని మోదీని కోరా**

రాష్ట్రాల పట్ల పెద్దన్నలా వ్యవహరించాలని తాను ప్రధాని మోదీని పలుమార్లు కోరానన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రధానిని పెద్దన్న అంటే తప్పేమిటని ప్రశ్నించారు. అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని మోదీని కోరినట్లు చెప్పారు. కానీ కేవలం బీహార్, గుజరాత్ రాష్ట్రాలకే అధిక నిధులు కేటాయించారని ఆరోపించారు.

## 20 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం...

- మొదటి పేజీ తరువాయి

ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్? ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుందన్నారు. 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామన్నారు. గ్యారంటీలను అమలు చేసేందుకు మంత్రులందరూ కష్టపడి చేస్తున్నారని అసెంబ్లీలో తెలిపారు. తెలంగాణలో మొదటిసారిగా స్కిల్? డెవలప్? మెంట్? యూనివర్శిటీకి రూపకల్పన చేశామన్నారు. రైతు భరోసాను అమలు చేసేందుకు విధి విధాలపై చర్చిస్తున్నామన్నారు. ప్రజాధనం వృథా కాకూడదనే.. రైతుల నుంచి సలహాలు తీసుకుంటున్నామన్నారు. గతంలో అనర్హులకు వేల కోట్లు రైతు బంధు ఇచ్చారన్నారు. గత బీఆర్?ఎస్? ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదంటే.. కాంగ్రెస్? అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే 65 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వం రాగానే ఉచిత బస్సు, గ్యాస్? సిలెండర్?లు ఇస్తున్నామన్నారు. మార్చి 1 నుంచే ఉచిత విద్యుత్? పథకాన్ని అమలుచేస్తున్నామన్నారు.రైతు భరోసాపై విపక్షాలు అడ్డగోలుగా విమర్శిస్తున్నాయని భట్టి అన్నారు. బడ్జెట్? లో అంకెలగారడీ ఏమీ లేదన్నారు, రైతు రుణమాఫీ గురించి కొందరు ఎగతాళి చేశారు... ఈ ఏడాది నుంచే రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారు. మా గ్యారంటీల సంగతి సరే.. పదేళ్లలో బీఆర్?ఎస్? ఏంచేసిందో చెప్పాలన్నారు. మంజీరా నీళ్లు హైదరాబాద్?కు కాంగ్రెస్? హయాంలోనే వచ్చాయన్నారు,. కాంగ్రెస్? ప్రభుత్వం అధికారంలోకి పదేళ్లు అయినట్లుగా విపక్ష నేతలు విష ప్రచారం చేస్తున్నారని భట్టి అన్నారు.

## మేం సక్కగా పాలించలే.. అందుకే ప్రతిపక్షంల కూసోబెట్టిన్రు

- మొదటి పేజీ తరువాయి

హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పించన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5 వేల మందికి డబుల్ పెంచన్లు ఇచ్చారని చెప్పారు. .ఈ వ్యాఖ్యలకు హరీశ్ రావు స్పందిస్తూ తాము సరిగ్గా చేయలేదు కాబట్టే ప్రజలు తమను ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చెప్పారు.

## తెలంగాణలో మరో రెండు రోజుల పాటు వర్షాలు

- మొదటి పేజీ తరువాయి

వద్ద కొనసాగుతోంది. నీటి మట్టం 53 అడుగులకు చేరుకుంటే మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. భారీ వర్షం, వరదల కారణంగా పలు ప్రాంతాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రవాహం ఉధృతంగా ఉండటంతో క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేశ్ ఆదేశాలు జారీ చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.

## కమలా హ్యారీస్‌దే పైచేయి.. తాజా పోల్ సర్వేలో ట్రంప్‌పై ఆధిపత్యం

- మొదటి పేజీ తరువాయి

ట్రంప్ కంటే కమలాకు స్వల్ప మెజారిటీ ఆదరణ దక్కింది. 'వాల్ స్ట్రీట్ జర్నల్' తాజాగా నిర్వహించిన పోల్‌లో కమలా హ్యారీస్‌ను 49 శాతం, డొనాల్డ్ ట్రంప్‌ను 47 శాతం మంది ప్రెసిడెంట్‌గా కావాలని కోరుకున్నారు. అయితే ఈ పోల్ ఫలితం ప్లస్ లేదా మైనస్ 3.1 శాతం పాయింట్లు 'ఎర్రర్ మార్జిన్'గా ఉన్నాయి. ముఖ్యంగా శ్వేతజాతీయేతర ఓటర్లు, డెమొక్రాటిక్ పార్టీ శ్రేణుల్లో ఆమెకు మద్దతు గణనీయంగా పెరిగిందని సర్వేలు చెబుతున్నాయి. అంతేకాదు.. కమలా హ్యారీస్‌కు ప్రధానంగా డెమొక్రాటిక్ సంకీర్ణ పార్టీల మద్దతు పెరిగింది. జో బైడెన్ మరోసారి పోటీ చేసేందుకు ఈ పార్టీలు.. ఆయన తప్పుకోవడంతో కమలా హ్యారీస్‌కు మద్దతు తెలుపుతున్నాయి. అంతే కాకుండా హిస్పానిక్ ఓటర్లలో (స్పానిష్ మాట్లాడే వారు) కూడా హ్యారీస్‌కు మద్దతు పెరుగుతోంది. 45 శాతం నుంచి 57 శాతానికి పెరిగినట్టుగా అంచనా వేస్తున్నారు. నెల క్రితం నిర్వహించిన న్యూయార్క్ టైమ్స్ పోల్‌లో ప్రెసిడెంట్ బైడెన్‌కు 59 శాతం మంది నమోదిత నల్లజాతి ఓటర్లు మద్దతు తెలపగా ఇప్పుడు కమలాకు మద్దతు తెలిపేవారి సంఖ్య 69 శాతానికి పెరిగినట్టుగా అంచనా వేస్తున్నారు. ఇక జులై 22-24 మధ్య దేశవ్యాప్తంగా న్యూయార్క్ టైమ్స్/సియనా కాలేజీ పోల్ నిర్వహించిన పోల్ సర్వేలో

ట్రంప్‌కు 48 శాతం, కమలా హ్యారీస్‌కు 47 శాతం పాయింట్లు లభించాయి. ఇద్దరి మధ్య హోరాహోరీ పోరు ఖాయమని ఇతర పోల్ సర్వేలు కూడా స్పష్టం చేస్తున్నాయి. బ్లూమ్‌బెర్గ్ రిపోర్ట్ కూడా ఇదే పేర్కొంది. బైడెన్ అధ్యక్ష రేసు నుంచి వైదొలిగిన తర్వాత నిర్వహించిన పోల్‌లలో ట్రంప్ కంటే కమలా హ్యారీస్ సగటున 1.6 శాతం పాయింట్ల స్వల్ప వ్యత్యాసంతో వెనుకంజలో ఉన్నారని పేర్కొంది. కాగా అధ్యక్షుడు జో బైడెన్ ఎన్నికల రేసు నుంచి తప్పుకోవడానికి ముందు ఈ నెల ఆరంభంలో ట్రంప్ 6 శాతం పాయింట్లతో ఆధిక్యంలో నిలిచారు. కాగా కమలా హ్యారిస్ డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్ష నామినీగా తన అభ్యర్థిత్వాన్ని శనివారం ప్రకటించారు. అధ్యక్ష పదవికి తన అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించే పత్రాలపై ఆమె సంతకం కూడా చేశారు. ప్రతి ఓటును పొందడానికి తాను కష్టపడి పని చేస్తానంటూ ఎక్స్ వేదికగా వెల్లడించిన విషయం తెలిసిందే.

## రేవంత్ రెడ్డి ఆఫర్‌ను తిరస్కరించిన అక్బరుద్దీన్ ఒవైసీ

- మొదటి పేజీ తరువాయి

సంతోషంగానే ఉన్నానని వ్యాఖ్యానించారు. తాను పార్టీ మారే ప్రసక్తి లేదన్నారు. చివరి శ్వాస వరకు మజ్లిస్ పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు.అక్బరుద్దీన్ ఇంకా మాట్లాడుతూ... ఆర్టీసీ ఉచిత ప్రయాణం మంచిదేనని, కానీ ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నెరవేర్చాలన్నారు. హైదరాబాద్ పట్టణానికి మెట్రో రావడానికి తాను కృషి చేశానన్నారు. వైయస్ రాజశేఖర రెడ్డి వల్లే హైదరాబాద్‌కు మెట్రో రైలు వచ్చిందన్నారు. పాతబస్తీకి మాత్రం ఇప్పటి వరకు మెట్రో రాలేదన్నారు.

## బహిష్కరణకు గురైన వ్యక్తి దేశానికి హోంమంత్రిగా ఉండడం విచిత్రం

**పెన్ పవర్ డెస్క్:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా తనపై చేసిన వ్యాఖ్యల పట్ల ఎన్సీపీ అధినేత శరద్ పవార్ తీవ్రంగా స్పందించారు. దేశంలోని అవినీతిపరులకు నేనొక ముఠా నాయకుడ్ని అంటూ అమిత్ షా నాపై విమర్శలు చేశారు... కానీ గతంలో ఓ కేసులో సుప్రీంకోర్టు అమిత్ షాను రెండేళ్లు గుజరాత్ నుంచి బహిష్కరించింది... అలాంటి వ్యక్తి ఇప్పుడు దేశానికే హోంమంత్రిగా ఉండడం విచిత్రం అని శరద్ పవార్ వ్యాఖ్యానించారు. చట్టాన్ని దుర్వినియోగం చేశారన్న కేసులో అమిత్ షాను సుప్రీంకోర్టు రెండేళ్లు బహిష్కరించింది నిజం కాదా? మన దేశం ఎలాంటి వ్యక్తుల చేతిలో ఉందో ఒక్కసారి ఆలోచించుకోవాలి... ఇటువంటి వ్యక్తులు దేశాన్ని అవినీతి మార్గంలోనే నడిపిస్తారు అంటూ శరద్ పవార్ ధ్వజమెత్తారు. గతంలో సంచలనం సృష్టించిన సొహ్రాబుద్దీన్ ఎన్ కౌంటర్ కేసులో సుప్రీంకోర్టు అమిత్ షాను రెండేళ్ల పాటు గుజరాత్ నుంచి బహిష్కరించింది. ఈ అంశాన్నే శరద్ పవార్ విమర్శనాస్త్రంగా మలుచుకున్నారు.

## కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారు... అవకాశవాద పార్టీలు

- మొదటి పేజీ తరువాయి

రూపాయల అప్పులు తెచ్చే కుట్రలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని విమర్శించారు. దీంతో రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు... అన్నీ గాడిద గుడ్డే అన్నారు. 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలూ గాడిద గుడ్డే అన్నారు. నీతి అయోగ్ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకాకపోవడం దుర్మార్గమన్నారు. భారత్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాల బలోపేతమే లక్ష్యంగా నీతి అయోగ్ సమావేశం జరుగుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవకాశవాద పార్టీలు అని విమర్శించారు. అవకాశం వస్తే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవడం ఖాయమని జోస్యం చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయన్నారు.

## భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ

- మొదటి పేజీ తరువాయి

గోదావరిలో వరద నీరు శనివారం ఉదయం నుంచి క్రమంగా పెరుగుతోంది. ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు నీటిమట్టం 52 అడుగులు దాటింది. వరద నీరు పెరగడంతో కొన్ని గంటల్లోనే భద్రాచలం వద్ద నీటి మట్టం 53 అడుగులు తాకింది.మరోవైపు, ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో, దవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటి మట్టం 13.75 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రంలోకి 13 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాలువలు, కల్వర్టులకు ప్రజలు దూరంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు గంజాయి తెస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

పెట్ చేస్తామని చెప్పారు. గుడుంబా నిర్మూలన తర్వాత గంజాయి అమ్మకాలు ధూల్ పెట్ లో పెరిగాయని చెప్పారు. కింది స్థాయి నుండి పై వరకు 15 రోజుల నుండి ధూల్పెట్ లో తనిఖీలు చేశామని అన్నారు. ధూల్ పెట్ లో గంజాయి నిర్మూలనే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. పోలీసుల సహకారంతో ఇంటింటికి తనిఖీలు చేశామని వెల్లడించారు. గంజాయి ఆపరేట్ చేసే వాళ్ళు అండర్ గ్రౌండ్ కెళ్లే అవకాశం ఉన్న నేపథ్యంలో వారిపై దృష్టి పెట్టామని చెప్పారు. విశాఖపట్నం నుండి గంజాయి దిగుమతి చేస్తూ కావాల్సిన వాళ్ళకి గంజాయి సరఫరా చేస్తున్నారని అన్నారు. సీతాఫల్ మడి, మైలారం గడ్డ, చిలకలుగుడ లో స్టాక్ పెట్టుకున్నట్టు విచారణలో తెలిసిందని చెప్పారు. ఏకకాలంలో దాడులు చేసి 54 కేజీలు పట్టుకున్నామన్నారు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి.

## సరైన దిశలోనే వెళుతున్నాం

- మొదటి పేజీ తరువాయి

వ్యవస్థలో సంస్కరణలతో భారతీయ సమాజం, ఆర్థిక వ్యవస్థలో క్రమానుగుణ మార్పును సాధిస్తున్నామని తెలిపారు.

"భారత్ యువతతో కూడిన దేశం. మన కార్యశక్తి కారణంగా భారత్ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. మన యువతను నైపుణ్య, ఉద్యోగ కార్యశక్తిగా మలుచుకోవడంపై దృష్టి సారిద్దాం. వికసిత్ భారత్ సాకారం కావాలంటే నైపుణ్యం, పరిశోధన, ఆవిష్కరణలు, ఉద్యోగ ఆధారిత విజ్ఞానంపై అందిపుచ్చుకోవడం అవసరం. ఈ దశాబ్దం వివిధ మార్పులు, సాంకేతిక భౌగోళిక రాజకీయ రంగాలకు చెందినదే కాదు, అవకాశాలతో కూడుకున్నది కూడా.

అంతర్జాతీయ పెట్టుబడులకు అనుకూలంగా మన విధానాలకు రూపకల్పన చేసేందుకు ఈ అవకాశాలను మన దేశం అందిపుచ్చుకోవాలి. భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే పురోగతికి ఇది సోపానం వంటిది" అని మోదీ వివరించారు.

# 'ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్' పనితీరు అమోఘం.. ఐఏఎఫ్ కసరత్తులో అద్భుత ఫలితం

### శత్రు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్యాకేజీలో 80 శాతం కూల్చివేత

### మిగతా విమానాలను సైతం తిప్పికొట్టిన ఎస్-400 వ్యవస్థ

### వాయు సేనలో ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్ సంపూర్ణ ఏకీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:** రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసిన సుదర్శన్ ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థ పనితీరు అమోఘం అనిపిస్తోంది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) కసరత్తులో ఎస్-400 భారీ విజయాన్ని నమోదు చేసింది. శత్రువు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్యాకేజీలో ఏకంగా 80 శాతం విమానాలను కూల్చివేసింది. ప్యాకేజీలోని మిగతా విమానాలను సైతం విజయవంతంగా వెనక్కి తరిమికొట్టింది. మొత్తంగా శత్రువు తన మిషన్లను నిలిపివేసేలా ఎస్-400 సమర్థవంతంగా పనిచేసింది. తన అమ్ములపొదిలోని లాంగ్-రేంజ్ ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్‌ను మోహరించి ఈ ప్రయోగాన్ని చేపట్టినట్టు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వర్గాలు వెల్లడించాయి.

వాయు సేనలో ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్ సంపూర్ణ ఏకీకరణను చాటిచెప్పడమే లక్ష్యంగా ఎయిర్‌ఫోర్స్ ఈ కసరత్తు నిర్వహించినట్టు సంబంధిత వర్గాలు వివరించాయి. ఎస్-400 ఆయుధ వ్యవస్థ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు నిజమైన యుద్ధ విమానాలను ఉపయోగించినట్టు పేర్కొన్నాయి. ఈ కసరత్తుతో ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్ భారత వైమానిక దళ వ్యవస్థతో సంపూర్ణంగా ఏకీకృతం అయింది. ఇప్పటికే మూడు ఎస్-400 స్క్వాడ్రన్లు వాయు సేనలో భాగమవ్వగా.. 2026లో మరో రెండు రష్యా నుంచి భారత్‌కు అందుతాయని అంచనాగా ఉంది. ఎస్-400 సిస్టమ్‌ల సరఫరాను వేగవంతం చేయాలని ఇటీవల కూడా రష్యాను భారత్ కోరింది. కాగా ఎస్-400 ఐదు స్క్వాడ్రన్‌ల కొనుగోలుకు రష్యాతో భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం విలువ ఏకంగా రూ.35,000 కోట్లకు పైమాటే. ఈ మేరకు ఇరుదేశాలు సంతకాలు చేశాయి. ఇటీవలే స్వదేశీ ఎంఆర్-ఎస్ఏఎం, ఆకాశ్ క్షిపణి వ్యవస్థలతో పాటు ఇజ్రాయెల్ తయారీ స్పైడర్ క్విక్ రియాక్షన్ సర్ఫేస్-టు-ఎయిర్ క్షిపణ వ్యవస్థలను సమకూర్చుకున్న భారత వాయు సేన.. ఎస్-400 కూడా పూర్తి స్థాయిలో చేరితే ఒక గేమ్ ఛేంజర్‌లా మారడం ఖాయమని విశ్వసిస్తోంది. కాగా ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్‌ను ప్రస్తుతం 'సుదర్శన్'గా పిలుస్తున్నారు. శ్రీకృష్ణ భగవానుడి చేతిలోని 'సుదర్శన చక్రం' స్ఫురించేలా ఈ పేరు పెట్టారు.

## బీఆర్ఎస్ నేతలను తలుచుకుంటే బాధగా ఉంది: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### మేమేం చేయకముందే బీఆర్ఎస్ నాయకులు గగ్గోలు పెడుతున్నారని విమర్శ

### ముందుందు ముసళ్ల పండగ అని హెచ్చరిక

### బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకుంటే ఆ పార్టీ పరిస్థితి ఏమవుతుందో ఆలోచించుకోవాలని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** గులాబీ నేతలను తలుచుకుంటే బాధగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీలో మాట్లాడుతూ... తాము ఏం చేయకముందే బీఆర్ఎస్ నాయకులు గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. ముందుందు ముసళ్ల పండగ అని హెచ్చరించారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతిపై చర్యలు తీసుకుంటే ఆ పార్టీ పరిస్థితి ఏమవుతుందో ఆలోచించుకోవాలన్నారు. ఆ పార్టీని తలుచుకుంటే జాలేస్తోందన్నారు.

## ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమైన సీఎం చంద్రబాబు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో ఇవాళ నీతి ఆయోగ్ సమావేశానికి హాజరయ్యారు. నీతి ఆయోగ్ సమావేశం ముగిసిన అనంతరం చంద్రబాబు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా పోలవరం ప్రాజెక్టుపై చర్చించనున్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి తాజా ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని చంద్రబాబు కోరనున్నారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి అంగీకరించాలని కేంద్ర జలశక్తి మంత్రికి విజ్ఞప్తి చేయనున్నారు. పోలవరం పూర్తి చేస్తామని ఇటీవల బడ్జెట్ సందర్భంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన సంగతి తెలిసిందే. పోలవరం ప్రాజెక్టుకు పూర్తి సహాయసహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. పోలవరం మొదటి దశను మూడేళ్లలో పూర్తి చేస్తామని కేంద్ర జలశక్తి శాఖ ఇటీవలే పార్లమెంటులో ప్రకటన చేసింది. పోలవరం మొదటి దశ నిర్మాణానికి రూ.12 వేల కోట్లు, మొత్తం రూ.50 వేల కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది.

## బడ్జెట్‌లో మీరు ఏయే జిల్లాల పేర్లు పలికారో చెప్పండి: కాంగ్రెస్‌కు బీజేపీ ఎమ్మెల్యే కౌంటర్

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పదం వాడలేదని విమర్శించడం సరికాదన్న పాయల్ శంకర్

### రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లెక్కలు గారడీలా ఉన్నాయని విమర్శ

### పాయల్ శంకర్ బడ్జెట్ విషయంలో కేంద్రం పక్షాన మాట్లాడటం సరికాదన్న సీతక్క



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పదం వాడలేదని రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారని, అలాంటప్పుడు రాష్ట్ర బడ్జెట్‌లో మీరు ఏయే జిల్లాల పేర్లు పలికారో చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కౌంటర్ ఇచ్చారు. శనివారం బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ లెక్కలు గారడిలా ఉన్నాయని విమర్శించారు. అందమైన పెద్ద పెద్ద పదాలు, అంకెలతో బడ్జెట్‌ను తయారు చేశారన్నారు. గ్రామపంచాయతీలు నిధులు లేక కొట్టుమిట్టాడుతున్నాయని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయింలేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం విడ్డూరమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శాసన సభ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమాను అమలు చేస్తానని చెప్పిందని, కానీ జులై ముగుస్తున్నప్పటికీ ఇంకా అమలు చేయడం లేదని విమర్శించారు. ఎస్టీ, ఎస్సీ, బీసీలకు కార్పోరేషన్ ద్వారా నిధులు దొరికేవని... పదేళ్లుగా కార్పోరేషన్‌లకు నిధులు లేవని ఆరోపించారు.

**తెలంగాణకు ఏమీ ఇవ్వలేదు: సీతక్క**

ఎమ్మెల్యే శంకర్ బడ్జెట్ విషయంలో కేంద్రం పక్షాన మాట్లాడటం సరికాదని మంత్రి సీతక్క అన్నారు. వారు మన వద్ద అక్షింతలు పంచారు తప్పితే తెలంగాణకు ఇచ్చిందేమీ లేదని విమర్శించారు. నల్ల చట్టాలు కాదు... రైతులకు మద్దతు ధర ఇచ్చే చట్టాలను తీసుకు రావాలన్నారు.

## భారత్‌లో పలు మోడల్ ఐఫోన్ల రేట్లు తగ్గించిన యాపిల్ కంపెనీ

### బడ్జెట్‌లో మొబైల్ ఫోన్లపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించిన నేపథ్యంలో ఫోన్ల రేట్ల తగ్గింపు

### స్వల్పంగా తగ్గిన పలు మోడల్ ఐఫోన్లు

### ఐఫోన్ 16 ప్రో, 16 ప్రో మాక్స్ మోడల్ ఫోన్లపై గణనీయ తగ్గింపు



**హైదరాబాద్ పెన్ పవర్:** మొబైల్ ఫోన్లు, మొబైల్ పరికరాలు, మొబైల్ ఛార్జర్‌లపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని 20 శాతం నుంచి 15 శాతానికి తగ్గిస్తూ ఇటీవల కేంద్ర బడ్జెట్ 2024-25లో ప్రకటన వెలువడిన నేపథ్యంలో భారత్‌లో ఐఫోన్ల ధరలు తగ్గాయి. భారత్‌లో పలు మోడళ్ల ఐఫోన్ల రేట్లను తగ్గిస్తున్నట్టు యాపిల్ కంపెనీ ప్రకటించింది. ఐఫోన్ 15, ఐఫోన్ 14తో పాటు పలు పాప్యులర్ మోడల్ ఫోన్ల రేట్లను రూ.300 నుంచి రూ.6,000 వరకు తగ్గిస్తున్నట్టు వెల్లడించింది.

**తగ్గింపు.. ధరలు ఇవే..**

ఐఫోన్ 15, ఐఫోన్ 15 ప్లస్ ఈ రెండు మోడల్ ఫోన్లు రెండింటి ధర రూ. 300 మేర తగ్గింది. 128జీబీ స్టోరేజీ వేరియంట్లు అయిన ఐఫోన్ 15 ప్రస్తుత ధర రూ.79,600, ఐఫోన్ 15 ప్లస్ ధర రూ.89,600గా ఉన్నాయి. ఐఫోన్ 14 మోడల్‌పై కూడా రూ.300 తగ్గిందని, ఈ స్టాండర్డ్ మోడల్ ధర ప్రస్తుతం రూ.69,000గా ఉందని యాపిల్ కంపెనీ వెల్లడించింది. భారత్‌లో అత్యంత తక్కువ ధర పలికే నాన్-ఎస్ఈ యాపిల్ ఫోన్ అయిన ఐఫోన్-13 మోడల్ ధర రూ.59,900 నుంచి ప్రస్తుతం రూ.59,600కి తగ్గింది. తగ్గింపు రూ. 300 ధరలో ఉంది. ఇక ఐఫోన్ ఎస్ఈ (2022) మోడల్ ఫోన్ ధర అత్యధికంగా రూ.2,300 మేర తగ్గి రూ.47,600లకు దిగి వచ్చింది.

**ఐఫోన్ 15 ప్రో మోడల్‌పై భారీ తగ్గింపు**

ఐఫోన్ 15 ప్రో మోడల్ ఫోన్ ధరలు గణనీయంగా తగ్గాయి. ఐఫోన్ 15 ప్రో 128జీబీ వెర్షన్ ధర రూ.5100 మేర తగ్గి రూ.1,34,900 నుంచి రూ.1,29,800కి పడిపోయింది. ఇక ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ రూ.5,900 మేర తగ్గి రూ.1,59,900 నుంచి రూ.1,54,000కి తగ్గింది. భారత్‌లో తయారైన ఐఫోన్ 16 ప్రో, 16 ప్రో మాక్స్ మోడల్ ఫోన్లను యాపిల్ కంపెనీ త్వరలోనే విడుదల చేయబోతోంది. ఫాక్స్‌కాన్ కంపెనీతో భాగస్వామ్యంతో తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో ఈ ఫోన్లు తయారవుతున్నాయి. 1-2 నెలల్లోనే ఈ ఫోన్లు మార్కెట్‌లో అందుబాటులోకి రానున్నాయని సమాచారం.

## దూల్‌పేట గంజాయి హబ్‌గా మారింది... ఎక్కడ దొరికినా మూలాలు ఇక్కడే: అబ్కారీ శాఖ

### సీఎం ఆదేశాలతో డ్రగ్స్ నియంత్రణకు తీవ్రంగా కృషి చేస్తున్నామన్న కమలాసన్ రెడ్డి

### మాదక ద్రవ్యాల నిరోధానికి స్పెషల్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడి

### డ్రగ్స్ నియంత్రణకు వెయ్యిమంది పోలీసులకు శిక్షణ ఇచ్చామన్న కమలాసన్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని దూల్‌పేట ప్రాంతం గంజాయి హబ్‌గా మారిందని, ఎక్కడ గంజాయి పట్టుబడినా మూలాలు ఇక్కడే కనిపిస్తున్నాయని అబ్కారీ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కమలాసన్ రెడ్డి తెలిపారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో డ్రగ్స్ నియంత్రణకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కొన్నిరోజులుగా మాదక ద్రవ్యాల నిరోధానికి స్పెషల్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆపరేషన్‌లో భాగంగా పెద్ద ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దూల్‌పేటలో గతంలో నాటుసారాను నియంత్రించామని, ఇప్పుడు ఆ ప్రాంతంలో గంజాయి విచ్చలవిడిగా లభిస్తోందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఎక్కడ గంజాయి దొరికినా తీగలాగితే దూల్‌పేట పేరు వస్తోందన్నారు. మాదక ద్రవ్యాల నిరోధానికి ప్రత్యేకంగా వెయ్యి మంది పోలీసులకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. పట్టుబడిన నిందితులకు శిక్షలు పడేవిధంగా కేసులను విచారిస్తున్నట్లు చెప్పారు. ఆగస్ట్ 31 లోపు దూల్‌పేటను గంజాయిరహిత ప్రాంతంగా చేస్తామని శపథం చేశారు. అన్ని ప్రాంతాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. నిందితులు శివారు ప్రాంతాల్లో గంజాయిని నిల్వ చేస్తున్నారని, వాటిని దూల్‌పేటకు తీసుకువచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ రెండు మూడు రోజుల్లోనే 66 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు.

## హైదరాబాద్‌లో కొత్త వైరస్... తీసుకోవాల్సిన జాగ్రత్తలివే




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో మరో వైరస్ విజృంభిస్తోంది. వేగంగా వ్యాపించే నోరో వైరస్‌పై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ నగరవాసులను అప్రమత్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా జీహెచ్ఎంసీ పలు సూచనలు జారీ చేసింది. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భాగ్యనగరవాసులకు సూచనలు చేసింది. 'నోరో వైరస్ వ్యాధితో జాగ్రత్త!! కలుషిత నీరు, ఆహారం కారణంగా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.' అని పేర్కొంది. చలిజ్వరం, వాంతులు, విరేచనాలు, నీరసం, కడుపు నొప్పి, డీహైడ్రేషన్ ఈ నోరో వైరస్ లక్షణాలు అని పేర్కొంది. ప్రస్తుతం నోరో వైరస్ కేసులు నగరంలోని యాకుత్‌పురా, మలక్ పేట, డబీర్‌పురా, పురానాహవేలీ, మొఘల్‌పురలతో పాటు పలు ప్రాంతాల్లో నమోదయ్యాయి. నోరో వైరస్ బారిన పడినవారు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలి.
- కాచి చల్లార్చిన, వడపోసిన నీటిని తాగాలి.
- ఇంటిని, పరిసరాలను క్రిమిసంహారక మందులతో శుభ్రం చేసుకోవాలి.

## ధవళేశ్వరం వద్ద గోదావరికి పెరుగుతున్న వరద... రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు

### గోదావరి మరోసారి ఉగ్రరూపం

### ఇప్పటికీ ముంపులోనే కోనసీమ లంక గ్రామాలు

### ధవళేశ్వరం వద్ద 13.75 అడుగులకు నీటిమట్టం

### ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 13 లక్షల క్యూసెక్కులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో గోదావరి నది పరీవాహక ప్రాంతాలను వరద ముంపు ఇంకా వీడలేదు. ధవళేశ్వరం వద్ద గోదావరికి వరద భారీగా పెరుగుతోంది. ప్రస్తుతం ధవళేశ్వరం వద్ద నీటిమట్టం 13.75 అడుగులకు చేరింది. అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 13 లక్షల క్యూసెక్కులుగా ఉంది. కోనసీమ లంక గ్రామాలు ఇప్పటికీ ముంపులోనే ఉండగా... గోదావరి ఉద్ధృతి మళ్లీ పెరగడంతో లంక గ్రామాల వాసులు ఆందోళన చెందుతున్నారు. గోదావరి ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలను హెచ్చరించింది. విద్యుత్ లైన్లు, స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించింది. వరద నీటిలోకి దిగొద్దని స్పష్టం చేసింది.

# 147 ఏళ్ల క్రికెట్ చరిత్రలో తొలిసారి.. కనీవినీ ఎరుగని చెత్త రికార్డ్ నమోదు

### ఐర్లాండ్‌తో టెస్ట్ మ్యాచ్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో ఏకంగా 42 బై రన్స్ ఇచ్చిన జింబాబ్వే వికెట్ కీపర్ క్లైవ్ మదండే

### సొంత తప్పిదాలతో పాటు బౌలర్ల పొరపాటుతో అవాంఛిత రికార్డు నమోదు

### 1934లో ఇంగ్లండ్ వికెట్ కీపర్ నెలకొల్పిన 37 బై రన్స్ రికార్డు బ్రేక్



**హైదరాబాద్ పెన్ పవర్:** 147 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో కనీవినీ ఎరుగని ఓ చెత్త రికార్డు నమోదైంది. ఐర్లాండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో జింబాబ్వే వికెట్ కీపర్ క్లైవ్ మదండే తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 42 బై రన్స్ సమర్పించుకున్నాడు. దీంతో అతడి పేరిట అవాంఛిత రికార్డు నమోదయింది. ఐర్లాండ్‌లోని స్టోర్‌మాంట్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో క్లైవ్ మదండే ఈ మేరకు భారీగా పరుగులు వదిలిపెట్టాడు. అయితే బై రన్స్ మొత్తానికి అతనొక్కడే కారణం కాదు. జింబాబ్వే బౌలర్ల పొరపాట్లు కూడా ఇందుకు కారణమయ్యాయి. కొందరు లెగ్‌సైడ్ వికెట్‌కు దూరంగా బంతులు వేయడం, కొన్ని బంతులు బ్యాట్స్‌మెన్‌ను దాటిన తర్వాత ఆలస్యంగా స్వింగ్ కావడంతో వాటిని మదండే అందుకోలేకపోయాడు. అయితే కొన్ని బై రన్స్ అతడి తప్పిదాల వల్లేనే ప్రత్యర్థి జట్టుకు వెళ్లాయి. 1934లో ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ కీపర్ లెస్ అమెస్ చేజార్చిన 37 బై రన్స్ వికెట్ కీపర్ చెత్తరికార్డుగా ఉండేవి. ఆ రికార్డును మదండే బ్రేక్ చేశాడు. కాగా క్రికెట్ హిస్టరీలో అత్యుత్తమ వికెట్ కీపర్లలో లెస్ అమెస్ ఒకడు కావడం విశేషం.కాగా జింబాబ్వే తొలుత బ్యాటింగ్ చేసి 210 పరుగులకు ఆలౌట్ అయింది. ఐర్లాండ్ 250 పరుగులు చేయడంతో ఆ జట్టుకు 40 పరుగుల ఆధిక్యం లభించింది. ఈ 40 పరుగులు కీపర్ సమర్పించిన బైరన్స్‌తో సమానం కావడం గమనార్హం. ఇక 24 ఏళ్ల క్లైవ్ మదండే బ్యాటింగ్‌లోనూ రాణించలేకపోయాడు. డకౌట్‌గా పెవీలియన్‌కు చేరి నిరాశపరిచాడు.

# విండీస్ దిగ్గజాన్ని దాటిన రూట్.. సచిన్ ఆల్‌టైం రికార్డుకు పొంచి ఉన్న ముప్పు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్ మాజీ టెస్టు కెప్టెన్ జో రూట్ టెస్టుల్లో తన పరుగుల ప్రవాహాన్ని కొనసాగిస్తున్నాడు. వెస్టిండీస్ తో జరుగుతున్న మూడో టెస్టులో ఒక అరుదైన ఘనత అందుకున్నాడు. బర్మింగ్ హెూమ్ లో జరుగుతున్న జరుగుతున్న ఈ మ్యాచ్ లో హాఫ్ సెంచరీ చేసి ఒంటరి పోరాటం చేస్తున్నాడు. ఈ క్రమంలో రూట్ టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల లిస్టులో ఏడో స్థానానికి చేరుకున్నాడు. రెండో రోజు ఆటలో భాగంగా 14 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారాను దాటడంతో ఈ ఘనత అందుకున్నాడు.

లారా 11,953 పరుగులు చేసి 8 వ స్థానంలో ఉండగా.. రూట్ 11,991లి పరుగులతో ఏడవ స్థానానికి చేరుకున్నాడు. ఓవరాల్ గా ఈ లిస్టులో భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ 15921 పరుగులతో టాప్ లో ఉన్నారు. రూట్ మరో 4000 పరుగులు చేస్తే టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో సచిన్ ను వెనక్కి నెట్టి అగ్రస్థానంలోకి దూసుకొస్తాడు. రూట్ ఇంగ్లాండ్ తరపున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల లిస్ట్ లో రెండో స్థానంలో నిలిచాడు. మొదటి స్థానంలో అలెస్టర్ కుక్ (12472) ఉన్నాడు. ప్రస్తుతం రూట్ వయసు 33 సంవత్సరాలు. వైట్ బాల్ క్రికెట్ కు మరో నాలుగేళ్లు దూరంగా ఉండి టెస్ట్ క్రికెట్ లో కొనసాగితే సచిన్ ఆల్ టైం రికార్డ్ ను బ్రేక్ చేసినా ఆశ్చర్యం లేదు. మరో 500 పరుగులు చేస్తే టాప్ 5 లో నిలుస్తాడు. టెస్ట్ కెరీర్ లో 142 టెస్టుల్లో 259 ఇన్నింగ్స్ లు ఆడిన ఈ ఇంగ్లీష్ బ్యాటర్ ఖాతాలో 31 సెంచరీలు 62 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఈ మ్యాచ్ విషయానికి వస్తే రూట్ 58 పరుగులు వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. రూట్ హాఫ్ సెంచరీతో ప్రస్తుతం ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 5 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. క్రీజ్ లో రూట్ (58), కెప్టెన్ స్టోక్స్ (47) క్రీజ్ లో ఉన్నారు. అంతకముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ లో 282 పరుగులకు ఆలౌటైంది.

# న్యూజిలాండ్‌తో భారత్ కీలక మ్యాచ్.. లైవ్ స్ట్రీమింగ్ ఎందులో చూడాలంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:** పారిస్ ఒలింపిక్స్ లో భారత హాకీ జట్టుపై చాలా అంచనాలు ఉన్నాయి. వరుసగా రెండో సారి పతకం తీసుకురావాలని దేశమంతటా కోరుకుంటుంది. అయితే పతకం రావాలంటే మాత్రం తీవ్రంగా చెమటోడ్చాల్సిందే. ఎందుకంటే పూల్ బి లో ఉన్న భారత్ జట్టుతో పాటు పటిష్టమైన దేశాలు ఉన్నాయి. బెల్జియం, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లాంటి జట్లతో భారత్ తలపడాల్సి ఉంది. ఇందులో భాగంగా శనివారం (జూలై 27) న్యూజిలాండ్ తో కీలక మ్యాచ్ లో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్ లో టీమిండియా ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. ప్రపంచ ర్యాంకింగ్స్ లో 10 వ ర్యాంక్ లో ఉన్న కివీస్ ను తక్కువ అంచనా వేస్తే భారత్ కు షాక్ ఇచ్చినా ఆశ్చర్యం లేదు. ఈ మ్యాచ్ లో ఓడిపోతే భారత్ సెమీ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం అవుతాయి. రాత్రి 9 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ స్పోర్ట్స్ 18లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. ఆన్ లైన్ లో ఈ మ్యాచ్ ను జియో సినిమా యాప్ లో చూడొచ్చు.

1984 ఒలింపిక్స్ నుంచి 2016 రియో గేమ్స్ వరకూ ప్రతీసారి ఒట్టి చేతులతోనే తిరిగొచ్చిన హాకీ జట్టు టోక్యో ఒలింపిక్స్‌లో మాత్రం అద్భుతం చేసింది. అంచనాలను తలకిందులు చేస్తూ బ్రాంజ్ అందుకుంది. సెమీఫైనల్లో ఓడినా మూడో ప్లేస్ మ్యాచ్‌లో బలమైన జర్మనీని ఓడించి ఔరా అనిపించింది. దాంతో పారిస్ మెగా గేమ్స్‌లోనూ ఇండియా పతకం ఆశిస్తున్న ఆటల్లో హాకీ కూడా ఉంది.



అంచనాలకు తగ్గ ఆటతీరు కొనసాగిస్తే హాకీలో మనకు గోల్డ్ మెడల్ వచ్చే అవకాశం ఉంది.

# బికినీలో బాలయ్య బ్యూటీ హాట్ ట్రీట్...!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండస్ట్రీలో హీరోయిన్ గా క్లిక్ అవ్వాలి అంటే ముందు అందం ఉండాలి. ఆ తర్వాత ఆకట్టుకునేలా నటించగలగాలి. ఈ రెండు క్వాలిటీలు ఉంటే హీరోయిన్ గా సెట్ అయినట్లే. అయితే దానితో పాటు అదృష్టం కూడా ఉండాలి. ఈ విషయంలో హాట్ బ్యూటీ సోనాల్ కి అదృష్టం తక్కువ అనే చెప్పాలి. ఎందుకంటే స్టార్ హీరోయిన్ గా ఎదగడానికి కావాల్సిన క్వాలిటీలు పుష్కలంగా ఉన్నా సోనాల్ కి ఇప్పటి వరకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. చూడగానే ఆకర్షించే అందం సోనాల్ ది. ఇప్పటి వరకు ఆమె చాలా అవకాశాలు వచ్చినప్పటికీ, స్టార్ హీరోయిన్ గా మాత్రం ఎదగలేకపోయింది. అయితే, ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో క్రేజ్ మాత్రం చాలా ఎక్కువ. సోనాల్ కి కేవలం ఇన్ స్టాగ్రామ్ లో దాదాపు 5 మిలియన్ల మందికి పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఇక, సోనాల్ సోషల్ మీడియాలో ఫోటోలు చూస్తే, కుర్రాళ్లకు నిద్రపట్టదు అనే చెప్పాలి. ఎప్పటికప్పుడు తన హాట్ ఫోజులతో మతి పోగొడుతూ ఉంటుంది. తాజాగా కూడా నలుపు రంగు బికినీలో హాట్ ట్రీట్ ఇచ్చింది. ప్రకృతి ఒడిలో నలుపు రంగు బికినీలో సేదతీరుతున్నట్లుగా ఉంది ఆ ఫోటో. మామూలుగా సోనాల్ మోడ్రన్ డ్రెస్ లో కనిపిస్తేనే కుర్రాళ్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతూ ఉంటుంది. అలాంటిది ఇక ఆమెను బికినీలో చూస్తే తట్టుకోగలరా? ఇప్పుడు చాలా మంది పరిస్థితి అలానే ఉంది. ఇక, బికినీలో సోనాల్ నడుము, థైస్ అందాలు చాలా స్పష్టంగా కనపడుతున్నాయి. ఈ ఫోటోలు చూసి, ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఫోటో షేర్ చేసిన కొద్ది గంటలకే వేలల్లో లైకులు రావడం విశేషం. ఇక తెలుగులో సోనాల్ కి ఎక్కువగా బాలయ్య మూవీల్లో నటించే అవకాశం దక్కించుకుంది. తెలుగులో ఎందరి హీరోలతో నటించినా.. నందమూరి బాలకృష్ణ చిత్రాల ద్వారానే సోనాల్ చౌహాన్‌కు మంచి గుర్తింపు వచ్చింది. లెజెండ్, డిక్టేటర్, రూలర్ చిత్రాలలో సోనాల్ ఆకట్టుకున్నారు. మోడలింగ్ తో కెరీర్ మొదలుపెట్టిన ఆమె హిందీ సినిమా జన్నత్‌తో సినిమాల్లోకి అడుగుపెట్టారు. 2008లో 'రైన్ బో' చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఇప్పటికీ, మంచి రోల్ కోసం ఆమె కష్టపడుతూనే ఉంది.



ఎత్నిక్ వేర్‌లో అందమైన హీనా ఖాన్



## రకుల్ తాప్సీకి ఎదురైన పరిస్థితే ఈ భామకు..!

గుంటూరు కారం - ఉస్తాద్ భగత్ సింగ్ లాంటి క్రేజీ సినిమాల నుండి పూజా ఆకస్మికంగా వైదొలిగిందని కథనాలొచ్చాయి. దర్శకనిర్మాత లతో సఖ్యత కుదరలేదు... పారితోషికం సహా చాలా విషయాల్లో పట్టు విడుపు లేకపోవడంతో ఇబ్బంది ఎదురైందని టాక్ వినిపించింది. కారణం ఏదైనా కానీ రెండు క్రేజీ ప్రాజెక్టుల నుంచి ఒకేసారి వైదొలగాల్సి వచ్చింది.ప్రభాస్ తో రాధేశ్యామ్ డిజాస్టరైనప్పటి నుంచి పూజాకి టైమ్ కలిసి రావడం లేదని చెప్పాలి. అంతేకాదు.. ఈ నాలుగైదేళ్ల లో తెలుగు చిత్రసీమ లో ఒక వెలుగు వెలిగిన పూజా కెరీర్ పరంగా ఉన్నట్టుండి జీరోకి పడిపోవడం నెటిజనుల్లో చర్చగా మారింది. ఈ భామ కు కూడా రకుల్ - తాప్సీ వంటి తారల కు ఎదురైన సన్నివేశమే ఎదురైందన్న చర్చా వేడెక్కిస్తోంది.

ఏదేమైనా ఆ రెండు అవకాశాలు కోల్పోయినందుకు బుట్టబొమ్మ కలత చెందుతోందా? అంటే అలాంటిదేమీ లేదనేది తాజా వార్తల సారాంశం. పూజా కు బాలీవుడ్ లో బలమైన అండదండలు ఉన్నాయి. అక్కడ సల్మాన్ ఖాన్- అక్షయ్ కుమార్ లాంటి స్టార్లతో తనకు మంచి సత్సంబంధాలున్నాయి. ఆ ఇద్దరి సినిమాల్లో ఇప్పటికే నటించేసింది కూడా. ఇప్పుడు ఖిలాడీ అక్షయ్ కుమార్ మరో అద్భుత అవకాశాన్ని కల్పించారని పూజా కు ఇది సరైన ఆసరా అని టాక్ వినిపిస్తోంది.

అక్షయ్ తదుపరి హౌస్ ఫుల్ 5 కోసం సన్నాహకాల్లో ఉన్నారు. ఈ చిత్రం కోసం పూజా పేరును సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. ఇదే గాక మరో రెండు ఇతర ప్రాజెక్టుల కు పూజా కమిటయ్యేందుకు చర్చలు సాగిస్తోందట. కారణం ఏదైనా టాలీవుడ్ నుంచి ఆకస్మిక నిష్క్రమణం అభిమానులు ఊహించనిది. ఇప్పుడు రకుల్- తాప్సీ- ఇలియానా తరహా లో తాను కూడా హిందీ చిత్రసీమ పైనే ఆధారపడాల్సి ఉంటుంది. బాలీవుడ్ లో ఇప్పుడున్న పోటీ లో ఇతరు లతో పోటీపడుతూ దూసుకుపోవడం అంత సులువేమీ కాదన్నది ఊహించగలిగేదే.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com